ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

* కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రిక కు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను
* బాన్సువాడ టౌన్, కామారెడ్డి టౌన్, కామారెడ్డి ఆర్బీ, బిచ్కుంద, బీర్కూర్, తాడ్వాయి, లింగంపేట, నస్రుల్లాబాద్, మండలాలకు రిపోర్టర్లు కావలెను
* కనీస విద్యార్హత ఉంటే సరిపోతుంది. మిగతా వివరాలకు

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

96665 56646

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి


ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం, ఫిబ్రవరి 4, 2026 పేజీలు: 8

# చూసామా..! పాగా వేసేయ్..?

- ఆ సర్వే నంబర్ పరిస్థితి ఏమిటి
-అన్యాక్రాంతం అవుతున్న ప్రభుత్వ భూమి
- పట్టించుకునే నాధుడే లేదని ఎదేచ్ఛగా ఆక్రమణ
-వాస్తవానికి స్థల విస్తీర్ణం ఎంత..?
- ప్రభుత్వ కేటాయింపులో భూమి వివరాలు పదిలమేనా
-అంతా నేనే చూసుకుంటా ఓ ప్రజా ప్రతినిధి..?
- మీరు నిమిత్తమాత్రులు..!
- పట్టించుకునే నాధుడే లేదు
- నిరుపేద లబ్ధిదారుల కల నెరవేరేనా..?
-తరువాయి భాగం రేపటి సంచికలో






రామారెడ్డి ఫిబ్రవరి 03 ( ప్రజా జ్యోతి)

స్వతంత్రం వచ్చి సుమారు 70 సంవత్సరాల పైబడిన ఇప్పటివరకు కొందరికి ఇల్లు లేక భూములు లేక నానాస్తులు పడుతున్న విషయం విధితమే, కానీ పేదల కోసం వారి ఆర్థిక స్వాలంబన కొరకు అభివృద్ధి బాటలు నడిచేందుకు, పేదలకు ఇల్లు కట్టుకుననే స్తోమత లేకుండా ఉన్న ఈ రోజుల్లో ప్రభుత్వ భూమి కూడా కాజేస్తున్న వైనం..?
రామారెడ్డి మండల కేంద్రంలోని గ గ్రామం లో ఆ..! ప్రభుత్వ సర్వే నంబర్ లో గతంలో చాలా సంవత్సరాల క్రితం సుమారు (30) 1987 వ సంవత్సరంలో ఆ యొక్క సర్వే నంబర్లు లో సుమారు 60 ప్లాట్ లను కేటాయించారు. వాటి విస్తీర్ణం మూడు సెంట్లు (142 గజాలు) గా కేటాయించడం జరిగింది. అప్పటి సదాశివనగర్ మండలం తాలూకా కామారెడ్డి అప్పటి పరిస్థితుల్లో ఉన్న తహసిల్దార్ టి సుబ్బారావు జారీ చేసిన పత్రాలు లబ్ధిదారుల చేతిలో చిత్తు కాగితాలతో సమానంగా మిగిలిపోయాయి.

2 లో

# ఢిల్లీలో కుస్తీ, గల్లీలో దోస్తీ

-ఆర్మూర్ ను అవినీతి అడ్డాగా మార్చిన కాంగ్రెస్,బీజేపీ నేతలు
-కాంగ్రెస్ అంటేనే ఫాదర్ ఆఫ్ చీటర్స్, లూటర్స్ పార్టీ
-ఇక్కడి కాంగ్రెస్ నేతలు బ్రోకర్లు, బీజేపీ నేతలు జోకర్లు
-కేసీఆర్ హయాం ఆర్మూర్ పట్టణానికి స్వర్ణయుగం
-రేవంత్ సర్కార్ రాక్షస పాలనతో రాతియుగం
-నేను ఎమ్మెల్యేగా ఉన్న పదేళ్లలో ఆర్మూర్ ను అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపా
-వంద కోట్ల నిధులు తెచ్చి ఆర్మూర్ ను సుందర పట్టణంగా తీర్చిదిద్దా
-బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి

2 లో

ఆర్మూర్, ఫిబ్రవరి3(ప్రజాజ్యోతి)
కాంగ్రెస్, బీజేపీ లది అక్రమ సంబంధమ ని ఢిల్లీలో కుస్తీ, గల్లీ లో దోస్తీ అన్నట్లుగా ఈ రెండు జాతీయ పార్టీల వ్యవహారం ఉందని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు,



## మున్సిపాలిటీ ఎన్నికల్లో అన్ని స్థానాలను

# కైవసం చేసుకుంటాం

## విలేకరుల సమావేశం ఎమ్మెల్యే మదన్ మోహన్



4 లో

# ఢిల్లీలో కుస్తీ, గల్లీలో దోస్తీ

ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఆర్మూర్ లో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో అభివృద్ధి లో పరుగులు పెట్టిన
ఆర్మూర్ పట్టణాన్ని కాంగ్రెస్,బీజేపీ నేతలు అవినీతి అడ్డాగా మార్చారని మండిపడ్డారు. కాంగ్రెస్ అంటేనే ఫాదర్ ఆఫ్ చీటర్స్, లూటర్స్ పార్టీ అని ఆయన ధ్వజమెత్తారు.
ఇక్కడి కాంగ్రెస్ నేతలు బ్రోకర్లు, బీజేపీ నేతలు జోకర్లు అని ఆయన.
మందికి పుట్టినోళ్లు మావోళ్ళే అనడం ఈ రెండు పార్టీల నైజమన్నారు.
బీఆర్ఎస్ ప్రభుత్వ పథకాలను తామే తెచ్చామని చెప్పుకోవడానికి సిగ్గులేదా? అని జీవన్ రెడ్డి నిప్పులు చెరిగారు. బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన పథకాలకు ప్రారంభోత్సవాలు చేయడానికి బీజేపీ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి, కాంగ్రెస్ ఇంచార్జ్ వినయ్ రెడ్డి లు చెరో కత్తెర జేబులో పెట్టుకొని తిరుగుతున్నారని ఆయన పేర్కొంటూ వీరిద్దరిని కలిపి కత్తెర బ్యాచ్ అని ప్రజలు నవ్వుకుంటు న్నారని ఎద్దేవా చేశారు. నిధులు తెచ్చే దమ్ము లేని ఈ కత్తెర బ్యాచ్ ను ఇక ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. అరవింద్ ఒక ఫాల్స్, ఫ్రాడ్, ఫేక్ ఎంపీ అని,
బీజేపీ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి ఒక సైకో అని, ఆర్మూర్ కాంగ్రెస్ ఇంచార్జి పీవీఆర్ అవినీతికి అంతే లేదని జీవన్ రెడ్డి మండిపడ్డారు.
కేసీఆర్ హయాం ఆర్మూర్ పట్టణానికి స్వర్ణయుగం కాగా
రేవంత్ సర్కార్ రాక్షస పాలనతో రాతియుగం దాపురించిందని ఆయన అన్నారు.
తాను ఎమ్మెల్యేగా ఉన్న పదేళ్లలో ఆర్మూర్ ను అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపానన్నారు
ఆర్మూర్ పట్టణం నా హయాంలో ఎట్లుంది? నేడెట్లుంది ? అని ఆయన అడిగారు.
వంద కోట్ల నిధులు తెచ్చి ఆర్మూర్ ను సుందర పట్టణంగా తీర్చిదిద్దానన్నారు. పదేళ్ళ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధిలో దూసుకుపోయిన వెలుగుజిలుగుల ఆర్మూర్ నేడు అనాథగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రూ. 15కోట్ల 60లక్షలతో పట్టణమంతా రోడ్లు వేయించానని జీవన్ రెడ్డి గుర్తు చేశారు. ఆర్టీసీ, ఆలూరు వంటి బైపాస్ రోడ్లు నిర్మించి ఆర్మూర్ కు మణిహారాలుగా అలంకరించానన్నారు. పట్టణంలో 18పార్కులు నిర్మించానని, గూండ్ల చెరువు మినీ ట్యాంక్ బండ్ నిర్మాణానికి రూ. 4కోట్లు మంజూరు చేయించానని, మల్లారెడ్డి చెరువు అభివృద్ధికి రూ.3కోట్లు మంజూరు చేయించానని, కోటి రూపాయల నిధులు వెచ్చించి 10జిమ్ లు ఏర్పాటు చేయించానని జీవన్ రెడ్డి వివరించారు. నిజాం సాగర్ కెనాల్ పై వంతెన నిర్మాణానికి కోటి రూపాయలు మంజూరు చేయించానని, మూడు నుంచి అయిదు వేల కోట్ల రూపాయల నిధులు తెచ్చి ఆర్మూర్ నియోజకవర్గాన్ని తీర్చి దిద్దానని ఆయన తెలిపారు. కాంగ్రెస్ హామీ ఇచ్చిన తులం బంగారం, స్కూటీలు, పెంచి ఇస్తామన్న పెన్షన్లు, నిరుద్యోగ భృతి, ఉద్యోగ నియామకాలు ఏమయ్యాయని ఆయన నిలదీశారు. కాగా మునిసిపల్ పోరులో రెండొందల కిలోమీటర్ల స్పీడ్ తో కారు దూసుకు పోతోందన్నారు.
ఆర్మూర్ లో గులాబీ జెండా రెపరెపలాడుతోందని, ముచ్చటగా మూడోసారి మునిసిపాలిటీని కైవసం చేసుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ వార్డు కెళ్లినా సారే కావాలి, కారే రావాలి, కేసీఆర్ మళ్ళీ సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారని జీవన్ రెడ్డి పేర్కొంటూ
ఎలెక్షన్ ఏదైనా ప్రజల సెలెక్షన్ కేసీఆరేనని స్పష్టం చేశారు.
మునిసిపల్ ఎన్నికల్లో ప్రజలంతా బీ ఆర్ఎస్ పక్షాన నిలిచి మొత్తం 36 వార్డుల్లో కారు గుర్తును గెలిపించాలని
జీవన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# చూసామా.! పాగా వేసేయ్..?

చేసేది ఏం లేక బిక్కు బిక్కు అంటున్న లబ్ధిదారులు, ఏం చేసుకుంటారో చేసుకోండి. అది మా భూమి మాకు ఎలాంటి నిబంధనలు ఏమి అవసరం లేదు. ఇది మా జాగా ఏం చేసుకుంటారో చేసుకోండి ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అంటూ కొందరు దళారులు, వారికి తోడు వత్తాసు పలుకుతూ స్థానిక కంగా కొందరు రాజకీయ నాయకులు వత్తాసు పలకడం విడ్డూరం. ఈ యొక్క భూమిని నిరుపేద లబ్ధిదారులకు ఇందిరమ్మ గృహాలుగా స్థలం లేని లబ్ధిదారుల కొరకు వారికి స్థలానికి కేటాయించారు. అప్పట్లో అందరికీ సరిపోయేంత భూమి లేక పోతే ఆర్ సాయి అన్న సర్పంచ్ గా ఉన్నప్పుడు విలేజ్ తరఫున కొందరీ భూములను కొనుక్కొని ఆ యొక్క భూములను గ్రామపంచాయతీకి అటాచ్ చేసి అందులో కొందరికి భూ పంపిణీ చేయడం జరిగింది. ఇదే క్రమంలో కొందరు సంచార జీవనం గడపడానికి కొందరు తాత్కాలిక గుడిసెలు నిర్మించుకున్న మాట విధితమే..! కానీ ప్రస్తుతం ఇప్పుడు ఆ భూముల విలువ పెరుగుతుంది. కాబట్టి ముందస్తుగా కాళీ స్థలం కనిపిస్తే చాలు కబ్జా చేయడమే పరిపాటిగా మారింది. ఇది ఇలా ఎందుకు చేస్తున్నారు అడిగే వారు లేఖన చూసిన అధికారులు స్పందించకపోవడం పై అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో గ్రామపంచాయతీ పాలకవర్గం క్షుణ్ణంగా పరిశీలించి బాధితులకు చెందాల్సిన స్థలం ఎంత, ఆక్రమణకు గురైన స్థలం ఎంత అనే వివరాలతో పొందుపరిచిన గ్రామకంఠం సరిగా లేకపోవడమే కారణమా ఇలా ఎందుకు చేశారు. ఎందుకు చేస్తున్నారు. ఎవరి లబ్ధి కొరకు కాసులు ఇస్తే చాలు కాశీని కూడా అమ్మేసే రోజులు ఈ యొక్క బకాసురులు అనడం లో సందేహం లేదు..? తదుపరి 2007 సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ మంత్రి మహమ్మద్ షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో ఇదే స్థలముకి సంబంధించి మరో 50 ఇళ్ల మంజూరును ఇందిరమ్మ పథకం కింద ఒక్కొక్కరికి 70 గజాల చొప్పున లబ్ధిదారులకు పట్టాలను అందించిన ఘనత. కానీ ఇప్పుడు లబ్ధిదారులకు చెందాల్సిన భూమి కొందరి చేతుల్లో కీలుబొమ్మల గా మారింది.ఇట్టి విషయం పై ఎవరిని అడిగినా స్పందన లేదు. ఇక నేను అధికార యంత్రంగం స్పందించి ఈ యొక్క సర్వే నెంబర్ పై విచారణ చేసి అసలు ప్రభుత్వ భూమి ఎంత, లబ్ధిదారులు ఎందరు, వారు నిజమైన లబ్ధిదారుల కాదా..! ముఖ్యంగా ఈ యొక్క ప్రభుత్వ భూమిని ఎవరైనా అమ్మడానికి కానీ కొనడానికి కానీ వీల్లేదు అని ప్రభుత్వమే ఓవైపు చెప్తున్నా మాకెందుకులే మా పని మేము చేసుకుంటాం మాకు అందరు తెలుసు మీరేం చేసుకుంటారో చేసుకోండి. అనే తారస్థాయికి భూ బకాసురులు రోజురోజుకు చిరారేగిపోతున్నారు. ఇట్టి విషయంపై స్థానిక ఎమ్మెల్యే చొరవ చూపి ఆ యొక్క సర్వే నంబర్లు విస్తీర్ణం ఎంత ఎక్కడ వరకు కేటాయించారు. ఎంతమంది లబ్ధిదారులు ఉన్నారు వారికి సమ న్యాయం చేయడానికి స్థానిక ఎమ్మెల్యే చొరవతో అక్రమార్కుల వ్యూహం పై స్పందించి అధికార యంత్రాంగాన్ని ప్రేరేపించి లబ్ధిదారులకు సరైన న్యాయం చేయగలరని మేధావి వర్గం భావిస్తోంది.



## బోధన్ మున్సిపాలిటీలో నామినేషన్ల ఉపసంహరణ పూర్తి.




**బోధన్, ఫిబ్రవరి 3 (ప్రజాజ్యోతి):**
బోధన్ మున్సిపాలిటీ పరిధిలోని 38 వార్డులకు సంబంధించి నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ పూర్తయింది. ఫిబ్రవరి 3 నాటికి మొత్తం 74 నామినేషన్లు ఉపసంహరించుకున్నట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో మొత్తం 162 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా, ఒక్క మంగళవారం రోజే 69 మంది తమ నామినేషన్లను వెనక్కి తీసుకున్నారు. ఉపసంహరించుకున్న అభ్యర్థుల్లో కాంగ్రెస్ పార్టీ (×చీజ) నుంచి 26 మంది, బీఆర్ఎస్ (దీ=ూ) నుంచి 20 మంది, ఎంఐఎం (ూ×వీ×వీ) నుంచి 17 మంది, బీజేపీ (దీజూ) నుంచి 5, ఏఐఎఫ్బీ (ూ×ఖీదీ) నుంచి 2, అదేవిధంగా నలుగురు స్వతంత్ర అభ్యర్థులు కూడా నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. ఈ మేరకు బోధన్ మున్సిపల్ కమిషనర్, సహాయ జిల్లా ఎన్నికల అధికారి అధికారికంగా నివేదికను విడుదల చేశారు.

## ఫిబ్రవరి నెల చివరి వరకు కొనసాగనున్న చలి

తెలంగాణలో చలి తీవ్రత (ఔఱఅ్‌ష్ట్రవతీ) ఫిబ్రవరి నెల చివరి వరకు కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా సాధారణం కంటే తక్కువ కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో ఉదయం, రాత్రి వేళల్లో చలి ప్రభావం ఎక్కువగా కనిపిస్తోంది. ముఖ్యంగా ఫిబ్రవరి 7, 8 తేదీల వరకు ఇదే పరిస్థితి కొనసాగనుందని అధికారులు అంచనా వేస్తున్నారు.పగటి ఉష్ణోగ్రతలు 29 నుంచి 31 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదయ్యే అవకాశం ఉండగా, రాత్రి ఉష్ణోగ్రతలు 14 నుంచి 16 డిగ్రీల వరకు పడిపోయే అవకాశముంది. దీంతో ప్రజలు ఉదయం వేళల్లో స్వల్ప చలి, మబ్బుల వాతావరణాన్ని అనుభవిస్తున్నారు.
రాబోయే 10 రోజుల్లో తెలంగాణ వ్యాప్తంగా వర్షపాతం కురిసే అవకాశాలు లేవని వాతావరణ శాఖ స్పష్టం చేసింది. ఆకాశం సాధారణంగా నిర్మలంగా ఉండే అవకాశం ఉండటంతో వ్యవసాయ పనులకు అనుకూల వాతావరణం ఏర్పడుతుందని అధికారులు చెబుతున్నారు.గత ఏడు సంవత్సరాలలో ఇది అత్యంత ఆహ్లాదకరమైన శీతాకాలాలలో ఒకటిగా నిలిచిందని వాతావరణ నిపుణులు పేర్కొంటున్నారు. చలి తీవ్రత అధికంగా లేకపోయినా, చల్లని వాతావరణం ప్రజలకు సుఖమైన అనుభూతిని ఇస్తోందని, ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో బయటకు వెళ్లేవారికి ఇది అనుకూలంగా ఉందని తెలిపారు.



## తిప్పారంలో గురు తేజ్ బహదూర్ జీ 350వ బలిదానం శతజయంతి హవన యజ్ఞాలు ఘన ప్రారంభం





**గాంధారి, ఫిబ్రవరి 3 (ప్రజాజ్యోతి)**

గురు తేజ్ బహదూర్ జీ 350వ బలిదానం శతజయంతిని పురస్కరించుకుని హవన యజ్ఞాలు గాంధారి మండలంలోని తిప్పారం తండాలో ఉన్న శ్రీ శ్రీ కోదండ రామచంద్రస్వామి ఆలయంలో సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి."రామ్ నామ్ ధారి అఖారా" అనే కులాంతర సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి సంస్థ అధ్యక్షులు శ్రీ శ్రీ శ్రీ వేద యోగి మహారాజ్ నాయకత్వం వహించగా, నామ్ ధారిల ప్రస్తుత అధిపతి శ్రీ సత్గురు దిలీప్ సింగ్ జీ ప్రేరణతో దక్షిణ భారతదేశంలో తెలంగాణ రాష్ట్రం నుండి హవన యాగాలకు శ్రీకారం చుట్టారు.గోవుల సంక్షేమం, పేదల అభ్యున్నతి, దేశ ఐక్యతతో పాటు మత రక్షకుడైన శ్రీ సత్గురు తేజ్ బహదూర్ జీ బలిదానం స్మృతికి అంకితం చేస్తూ ఈ హవన యజ్ఞాన్ని నిర్వహించారు. హిందూ--సిక్కు ఐక్యతను ప్రతిబింబించేలా భారతదేశంలో ఐక్యత, సమగ్రతలను ప్రోత్సహించడం, దేశాన్ని ప్రపంచ నాయకత్వ స్థానంలో నిలపడం ఈ కార్యక్రమాల ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.350 అఖండ్ హవన యాగాల తీర్మానంతో హర్యానా రాష్ట్రంలోని గురుద్వారా శ్రీ జీవన్ నగర్ (సిర్సా) నుండి ప్రారంభమైన ఈ యజ్ఞ పరంపరలో భాగంగా గాంధారి మండలంలోని తిప్పారం తండాలో ఈ హవన యాగం నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ వేద యోగి మహారాజ్ జీ స్థానిక



భక్తులతో కలిసి హవన యాగంలో పాల్గొన్నారు. శ్రీ సత్గురు దిలీప్ సింగ్ జీ శిష్యుడు సంత్ పల్విందర్ సింగ్ జీ ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో రామల్లా ప్రాంత ప్రతినిధులు శ్రీనివాస్ రావు, ధర్మ రెడ్డి, గ్రామ సర్పంచ్ గంగారాం, మాజీ సర్పంచ్ బిషన్ లాల్, ఆలయ కమిటీ చైర్మన్ టీకా రామ్, కమిటీ సభ్యులు బీర్మాల్, తాన్సింగ్, హీరాలాల్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధారి క్రీడా మైదానం అభివృద్ధికి నేరల్ తాండ ఉపసర్పంచ్ రాథోడ్ నెహ్రూ ఆర్థిక సహాయం



**గాంధారి, ఫిబ్రవరి 3 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండల కేంద్రంలోని మొఖరంపేట హనుమాన్ ఆలయం ప్రక్కన నిర్మాణంలో ఉన్న క్రీడా మైదానం అభివృద్ధికి నేరల్ తాండ ఉపసర్పంచ్ రాథోడ్ నెహ్రూ మంగళవారం రోజు తమ వంతు సహాయంగా రూ.5,000/- నగదు విరాళం అందజేశారు.ఈ సందర్భంగా రాథోడ్ నెహ్రూ తో పాటు ఐస్క్రీం పవన్ కలిసి క్రీడా కమిటీ సభ్యులకు విరాళం అందజేశారు. గ్రామ యువతను క్రీడల వైపు ప్రోత్సహించడమే లక్ష్యంగా క్రీడా మైదానం అభివృద్ధికి సహకరిస్తున్నామని ఉపసర్పంచ్ తెలిపారు.క్రీడా మైదానం అభివృద్ధికి చందాలు సేకరించి నిర్మాణ పనులు కొనసాగిస్తున్న క్రీడా కమిటీ సభ్యులు ఈ సందర్భంగా రాథోడ్ నెహ్రూ కు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరింత మంది ప్రజాప్రతినిధులు, దాతలు సహకరించాలని వారు కోరారు.

## భవిత కేంద్రంలో దివ్యాంగులకు ప్రత్యేక వైద్య శిబిరం



**గాంధారి, ఫిబ్రవరి 3 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండల కేంద్రంలో ఉన్న భవిత ప్రత్యేక పాఠశాలలో దివ్యాంగ విద్యార్థుల కోసం మంగళవారం ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. నరాల బలహీనతతో బాధపడుతున్న విద్యార్థిని, విద్యార్థులకు డాక్టర్ స్వాతి వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ స్వాతి మాట్లాడుతూ పరిసర గ్రామాల దివ్యాంగ విద్యార్థులు ఈ వైద్య సేవలను సద్వినియోగం చేసుకుని శారీరకంగా మెరుగుపడి సకలాంగులుగా మారాలని సూచించారు. అవసరమైన చికిత్సలు, సూచనలు విద్యార్థులకు అందించామని తెలిపారు.ఇలాంటి ఫిజియోథెరపీ వైద్య శిబిరాలను వారానికి రెండు సార్లు క్రమం తప్పకుండా నిర్వహించనున్నట్లు ప్రత్యేక ఉపాధ్యాయులు పెంటయ్య, రిసోర్స్ టీచర్ సాయన్న తెలిపారు. ఈ కార్యక్రమం దివ్యాంగ విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని వారు పేర్కొన్నారు.

# ధర్మరావుపేట్ గ్రామంలో ఉపాధి హామీ పనులకు శ్రీకారం

### సర్పంచ్ షేక్ ఉమర్ చేతుల మీదుగా ప్రారంభం

**సదాశివనగర్ ఫిబ్రవరి 3 (ప్రజాజ్యోతి)**

సదాశివనగర్ మండలంలోని ధర్మరావుపేట్ గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన అభివృద్ధి పనులను గ్రామ సర్పంచ్ షేక్ ఉమర్ ఘనంగా ప్రారంభించారు. గ్రామంలోని పేద, నిరుద్యోగ కుటుంబాలకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ఈ పనులు చేపట్టినట్లు ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అశోక్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ కొండ శేఖర్తో పాటు గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పనుల ప్రారంభ కార్యక్రమం గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ షేక్ ఉమర్ మాట్లాడుతూ..."ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతి అర్హులైన గ్రామస్తుడికి పని కల్పించడమే మా లక్ష్యం. ఈ పథకం గ్రామ ఆర్థికాభివృద్ధికి బలమైన పునాది అవుతుంది. చేపట్టిన పనులు పూర్తి స్థాయిలో పారదర్శకంగా, నాణ్యతతో నిర్వహిస్తాం" అని హామీ ఇచ్చారు.ఉప సర్పంచ్ అశోక్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి ఉపాధి హామీ పనులు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. గ్రామంలోని రహదారులు, నీటి సంరక్షణ పనులు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా చేపడతామని తెలిపారు.



ఫీల్డ్ అసిస్టెంట్ కొండ శేఖర్ ఉపాధి హామీ పనుల వివరాలను గ్రామ ప్రజలకు వివరించారు. పనుల్లో పాల్గొనే కార్మికులందరికీ ప్రభుత్వం నిర్దేశించిన విధంగా వేతనాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ ప్రజలు ఉపాధి అవకాశాలు కల్పించిన సర్పంచ్ షేక్ ఉమర్కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉత్తమ పోలీస్ అవార్డు గ్రహీత ఆకుల శ్రీనివాస్కు 1998-99 స్నేహితుల ఘన సన్మానం

**గాంధారి, ఫిబ్రవరి 3 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1998--1999 విద్యాసంవత్సరానికి చెందిన పదవ తరగతి స్నేహితులు తమ మిత్రుడు ఆకుల శ్రీనివాస్ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ పోలీస్ అవార్డు అందుకున్న నేపథ్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాట్లాడిన స్నేహితులు, ఆకుల శ్రీనివాస్ పోలీసు విభాగంలో అంకితభావంతో చేసిన సేవలకు గుర్తింపుగా ఉత్తమ పోలీస్ అవార్డు రావడం గర్వకారణమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఆయన మరిన్ని ఉన్నత స్థాయిలను అందుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పత్తి సాయిలు, క్యాతం కృష్ణ, జింగురు సురేష్, చీమలవర్ శ్రీనివాస్, సామల శ్రీనివాస్, తూర్పు సంతోష్, పత్తి లక్ష్మీకాంత్, లైన్ భాస్కర్, పౌలింగ్ సాయిలు, చిట్యాల గంగాధర్, తాటి దినేష్, దేవి సింగ్, రవి నాయక్ తదితర 1998--1999 పదవ తరగతి స్నేహితులు పాల్గొన్నారు.



## సాయి వారియర్స్ ఆధ్వర్యంలో టీ షర్టుల పంపిణీ

**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 3**

బీబీపేట మండల కేంద్రంలో జరిగిన సీఎం కప్ పోటీలలో మంచి ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు సాయి వారియర్స్ వారి ఆధ్వర్యంలో టీషర్టులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ ఏదుల సాత్విక సాయి మాట్లాడుతూ యువత ఆటలు ఆడితే శారీరకంగానూ మానసికంగాను ఎదుగుదల చెందుతారని సర్పంచ్ సాత్విక తెలియజేశారు. జిల్లా స్థాయిలో ఎంపికైన క్రీడా కారులకు రాష్ట్రస్థాయిలో ఎన్నికై మన గ్రామ పేరును రాష్ట్ర స్థాయిలో నిలబెట్టాలని సర్పంచ్ సాత్విక కోరారు. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ ఎదుల్ల సాద్వీక సాయి, సెక్రటరీ రమేష్ కుమార్, సిద్ధ రాములు, సాయి వారియర్స్ సభ్యులు మరియు జిల్లాస్థాయికి ఎంపికైన క్రీడాకారులు పాల్గొన్నారు.



# మున్సిపాలిటీ ఎన్నికల్లో అన్ని స్థానాలను కైవాసం చేసుకుంటాం

## విలేకరుల సమావేశం ఎమ్మెల్యే మదన్ మోహన్



**నాగిరెడ్డిపేట్,ఫిబ్రవరి03(ప్రజాజ్యోతి );**
ఎల్లారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో 12 మున్సిపల్ కౌన్సిలర్ స్థానాన్ని కైవాసం చేసుకుంటామని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఖరారు చేశారు. ఈ సందర్భంగా విలేకరులలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎల్లారెడ్డి మున్సిపాలిటీ ప్రజల ఆశయాలను నెరవేర్చాలనే సంకల్పంతో, గత రెండేళ్ల కాలంలో నేను అనేక నిధులు తీసుకువచ్చి సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టమన్నారు. పట్టణంలో ఆధునిక సౌకర్యాలతో నూతన బస్ స్టాండ్ నిర్మాణం, ప్రజలకు విశ్రాంతి, వినోదం కల్పించేలా మినీ ట్యాంక్ బండ్‌ను అభివృద్ధి చేశాన్నారు. మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు చేపట్టి మౌలిక వసతులు మెరుగుపరిచామని పేదల కల అయిన సొంతింటి కోసం 300 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు అందించామన్నారు.
అమృత్–3 పథకం ద్వారా ఇంటింటికి తాగునీటి సరఫరా అందుబాటులోకి తెచ్చామన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవల కోసం యల్లారెడ్డి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు రవాణా సౌకర్యాలు మెరుగుపడేలా జాతీయ రహదారి అభివృద్ధి పనులు పట్టణానికి శోభ, యువతకు భవిష్యత్ అనే లక్ష్యంతో మరిన్ని కీలక పనులు చేపట్టామని గాంధీ చౌక్ అభివృద్ధి -- ఆధునిక లైటింగ్, అంబేద్కర్ చౌరస్తా అభివృద్ధి -- ఫౌంటెన్లు, ల్యాండ్‌స్కేపింగ్‌తో పట్టణానికి ప్రత్యేక గుర్తింపు, ఐటీఐ విద్యార్థులకు ఉపాధి అవకాశాలు పెంచేలా అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ ప్రజల ఆరోగ్యం, వినోదం కోసం 100 ఎకరాల్లో అర్బన్ పార్క్ అభివృద్ధి,ఎల్లారెడ్డి మున్సిపాలిటీని మరింత ఆధునికంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు.

# ప్రాణాల్ని హరిస్తున్న ఎంఎస్ఎన్

- ఎం ఎస్ ఎన్ పరిశ్రమ లాకౌట్ చేయాలి
- దీంతో ఫ్యూజన్ పరిశ్రమ కి అనుమతులు రద్దు
- సామాన్యుడి ప్రాణాలకు విలువ లేదా
- చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం



**కామారెడ్డి (ఆర్ సి) బిక్కనూరు, ఫిబ్రవరి 3 (ప్రజాజ్యోతి)**
భిక్కనూరు మండలంలో గత నెల రోజులుగా అందరి నోట ఒకే మాట ఫార్మా రసాయన పరిశ్రమలు మాకు వద్దు అని. వ్యవసాయ క్షేత్రాలైన పల్లెలను విషపు కోరలు కమ్మేస్తుంటే, అభం శుభం తెలియని అమాయకులు బలవుతున్నారు. ఈ మధ్యకాలంలో మండలంలోని కంచర్ల గ్రామానికి చెందిన గొల్ల భాగయ్య వాయు కాలుష్యంతో మృతి చెందిన విషయం విధితమే. అతను ఒక్కడే కాదు ఇంకా ఎంతోమంది అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని, నాకు జరిగిన అన్యాయం ఏ ఒకరికి జరగకూడదు అని ఉద్దేశంతో భాగయ్య కుమారుడు గొల్ల మహేందర్ యాదవ్ ఎంఎస్ఎన్ పరిశ్రమ మూతపడాలి. తద్వారా ఫ్యూజన్ పరిశ్రమ అనుమతులు రద్దవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేస్తున్నాడు. లేనియెడల ఎంఎస్ఎన్ పరిశ్రమ ముందు నిరాహారదీక్ష చేసి, మండలం కొరకు ప్రాణ త్యాగం చేయడానికి అయినా సిద్ధమని ఖరాఖండీగా అధికారులను హెచ్చరిస్తున్నాడు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు వీరే

**నాగిరెడ్డిపేట్,ఫిబ్రవరి3(ప్రజాజ్యోతి)(**

ఎల్లారెడ్డి మున్సిపాలిటీలోని 12 వార్డులకు కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసే కౌన్సిలర్ అభ్యర్థులను ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ప్రకటించారు. ఎమ్మెల్యే మదన్మోహన్రావు తెలిపిన ప్రకారం మున్సిపాలిటీలోని 12 వార్డులకు వార్డుల వారీగా వివరాలు ఇలా ఉన్నాయి.
1వ వార్డ్ తుమ్మల గాయత్రీ శ్యామ్ సుందర్,
2వ వార్డ్ మంచిర్యాల మహేశ్వరి విద్యాసాగర్,
3వ వార్డ్ కౌసర్ ఉన్నిసా రఫీక్,
4వ వార్డ్ దుంపల మంజుల శంకర్,
5వ వార్డ్ చంద్రయ్య అట్కరి,
6వ వార్డ్ సయ్యద్ గఫార్,
7వ వార్డ్ మతమాల భాగ్యవతి,
8వ వార్డ్ నునుగొండ శ్రీనివాస్,
9వ వార్డ్ గాదె తిరుపతి,
10వ వార్డ్ పద్మ శ్రీకాంత్,
11వ వార్డ్ రొడ్డ స్వప్న సాయిరాం,
12వ వార్డ్ ఎరకల దశరథంల పేర్లను ప్రకటించి బీఫాంలను అందజేశారు. పార్టీ శ్రేణులు అంతా కలిసికట్టుకు పనిచేసి 12 స్థానాలను విజయం సాధించాలని ఎల్లారెడ్డి మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండాను ఎదురవేయాలని ఎమ్మెల్యే మదన్మోహన్ తెలిపారు.



## గాంధారి క్రీడా ప్రాంగణం అభివృద్ధికి భారీ విరాళం



**గాంధారి, ఫిబ్రవరి 3 (ప్రజాజ్యోతి)**
గాంధారి మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న క్రీడా ప్రాంగణం అభివృద్ధి కోసం మండల యువజన సంఘాలు చేస్తున్న కృషిని గుర్తించి ఆకుల కల్పన చంద్రశేఖర్ రూ.1,11,116 విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మండల యూత్ సభ్యులు చంద్రశేఖర్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత క్రీడా రంగంలో ముందుండి ప్రతిభను ప్రదర్శించాలని, క్రీడల ద్వారా క్రమ శిక్షణ, ఆరోగ్యంతో పాటు ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని సూచించారు.

## అక్రమ సారాయి తయారీపై పోలీసుల దాడులు- ఒకరిపై కేసు నమోదు

### ఎస్. ఐ ఆంజనేయులు



**గాంధారి, ఫిబ్రవరి 3 (ప్రజాజ్యోతి)**
గాంధారి మండలంలోని రామలక్ష్మణపల్లి గ్రామంలో అక్రమంగా సారాయి తయారు చేసి విక్రయిస్తున్న వ్యక్తిపై పోలీస్‌లు కేసు నమోదు చేశారు. లాకావత్ రాము అనే వ్యక్తి తన ఇంటి వద్ద సారాయి తయారు చేసి అమ్ముతున్నట్లు నమ్మదగిన సమాచారం మేరకు ఎస్.ఐ ఆంజనేయులు నేతృత్వంలో పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా నిందితుడి ఇంట్లో సోధా నిర్వహించగా, కూలర్‌లో దాచి ఉంచిన నాలుగు లీటర్ల సారాయిని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం లాకావత్ రాముపై కేసు నమోదు చేసినట్లు ఎస్.ఐ ఆంజనేయులు తెలిపారు. సారాయి తయారీ, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన శిక్షలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## సోమ్లి సత్తి--సవా సత్తి మందిరానికి లబనా యువకుల రూ.79,580 భారీ విరాళం

**గాంధారి, జనవరి 31 (ప్రజాజ్యోతి)**
లింగంపేట్ మండల కేంద్రంలోని నాగన్న బావి సమీపంలో ఉన్న సోమ్లి సత్తి--సవా సత్తి మందిర అభివృద్ధికి లబనా యువకులు రూ.79,580/- విరాళంగా అందజేశారు. భక్తుల సౌకర్యార్థం ధర్మశాల నిర్మాణానికి ఈ విరాళాలు వినియోగించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే కాంపౌండ్ వాల్ నిర్మాణం పూర్తయిందని, మందిర అభివృద్ధికి ప్రజలు సహకరించాలని యువకులు కోరారు. మందిర అభివృద్ధికి ప్రజలు భక్తులు తమకు తోచిన విధంగా విరాళాలు అందించి మౌళి ఆశీస్సులు పొందాలని లబనా యువకులు కోరారు.



# నానో యూరియా వాడకం రైతులకు లాభదాయకం

- వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు
- రైతుల ఆదాయానికి ఊతం
- సాంప్రదాయ యూరియాకు ప్రత్యామ్నాయం
- మండల వ్యవసాయ అధికారిని భాను శ్రీ

**రామారెడ్డి ఫిబ్రవరి 03 (ప్రజాజ్యోతి)**

నానో యూరియాను వాడడం ద్వారా రైతుల ఖర్చులను తగ్గించి, పంట దిగుబడులను పెంచడమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడుతుంధీ
నానో యూరియా ప్రత్యేకతలు మరియు ప్రయోజనాలు

అధిక సామర్థ్యం..!
500 మిల్లీలీటర్ల నానో యూరియా బాటిల్ 45 కిలోల సాంప్రదాయ యూరియా బస్తాకు సమానం. ఇది మొక్కలకు నత్రజనిని మరింత సమర్థవంతంగా అందిస్తుంది, తద్వారా యూరియా వినియోగాన్ని గణనీయంగా తగ్గిస్తుంది.

దిగుబడి పెరుగుదల..!
నానో యూరియా వాడకం వల్ల పంట దిగుబడులు 8% వరకు పెరిగే అవకాశం ఉందని పరిశోధనలు సూచిస్తున్నాయి. ఇది మొక్కల కిరణజన్య సంయోగక్రియను మెరుగుపరుస్తుంది మరియు వేరు వ్యవస్థను బలోపేతం చేస్తుంది.

ఖర్చు ఆదా...!
సాంప్రదాయ యూరియా బస్తా ధరతో పోలిస్తే నానో యూరియా బాటిల్ తక్కువ ధరకే లభిస్తుంది, ఇది రైతులపై ఆర్థిక భారాన్ని తగ్గిస్తుంది. రవాణా మరియు నిల్వ ఖర్చులు కూడా తగ్గుతాయి.

పర్యావరణ హితం...!
నానో యూరియా నేల, గాలి మరియు నీటి కాలుష్యాన్ని తగ్గిస్తుంది. యూరియా లీచింగ్ (నేలలోకి ఇంకిపోవడం) మరియు వాయువులుగా మారడం వల్ల కలిగే నష్టాలను నివారించడం ద్వారా పర్యావరణ పాదముద్రను తగ్గిస్తుంది.




సులభమైన వినియోగం..!
నానో యూరియాను నీటిలో కలిపి ఆకులపై పిచికారీ చేయవచ్చు. ఇది రైతులు సులభంగా ఉపయోగించగలదు మరియు శ్రమను తగ్గిస్తుంది. మొక్కలు అవసరమైన నత్రజనిని నేరుగా ఆకుల ద్వారా గ్రహించుకుంటాయి.


మొక్కల ఆరోగ్యానికి మేలు...!
నానో కణాలు మొక్క కణాలలోకి సులభంగా ప్రవేశించి, మొక్క ఎదుగుదల మరియు అభివృద్ధికి అవసరమైన నత్రజనిని అందిస్తాయి. ఉపయోగించని నత్రజని మొక్కలో నిల్వ చేయబడి, అవసరమైనప్పుడు నెమ్మదిగా విడుదల అవుతుంది.
వినియోగ విధానం....!
నానో యూరియాను పంట పూత దశకు ముందు లేదా విత్తిన 20 రోజుల తర్వాత రెండుసార్లు పిచికారీ చేయాలని సూచించబడింది. 20-25 లీటర్ల ట్యాంక్‌కు 3-4 క్యాప్స్ (75-100) నానో యూరియాను కలిపి పిచికారీ చేయాలి.నానో యూరియా వినియోగంపై రైతులకు విస్తృత అవగాహన కల్పించడానికి కృషి చేస్తుంది. నానో యూరియా రైతులకు ఆర్థికంగా లాభదాయకంగా ఉండటమే కాకుండా, స్థిరమైన మరియు పర్యావరణహిత వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహిస్తునది రైతులు ఈ వినూత్న ఎరువును సద్వినియోగం చేసుకొని అధిక దిగుబడులు సాధించాలి అని మండల వ్యవసాయ అధికారిని బి.భానుశ్రీ తెలిపారు.

# ఇంట్లో దొంగతనం చేసిన ఇద్దరు నిందితులకు 16 నెలల జైలు శిక్ష

- మరియు ఒక్కొక్కరికి రూ.2000/- జరిమానా విధింపు
- అభినందించిన జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర,

**కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 3. (ప్రజాజ్యోతి)**
ఫిర్యాదుదారుని అత్తమామలు అనారోగ్యంతో ఉండటంతో, తేదీ 04-10-2024 న వారి స్వగ్రామమైన జువ్వాడి (గాంధారి మండలం) నుండి దసరా పండుగ సందర్భంగా ఫిర్యాదుదారుని సంగమేశ్వర్ గ్రామానికి తీసుకువచ్చారు. పండుగ అనంతరం తేదీ 14-10-2024 ఉదయం సుమారు 9 గంటలకు వారిని తిరిగి జువ్వాడి గ్రామంలోని వారి ఇంటికి విడిచిపెట్టేందుకు వెళ్లగా, ఇంటి పెద్ద దర్వాజా తెరిచి ఉండి, డాబా రూమ్ తలుపులు తెరిచి ఉండటంతో పాటు బెడ్రూంలోని బీరువా తలుపులు పగిలి ఉండటంతో పరిశీలించగా అందులో ఉన్న 10 తులాల వెండి మరియు ఇత్తడి పాత్రలు సుమారు రూ.15,000/- విలువైనవి గుర్తుతెలియని దొంగలు దొంగిలించినట్లు తెలిసింది. వెంటనే గాంధారి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఇవ్వగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.
దర్యాప్తులో భాగంగా కాలనీవాసులను విచారించినప్పటికీ ప్రత్యక్ష సాక్ష్యాలు లభించకపోవడంతో, చుట్టుపక్కల ప్రాంతాల సీసీ కెమెరా ఫుటేజీలను పరిశీలించి, శాస్త్రీయ ఆధారాల ఆధారంగా అదే గ్రామానికి చెందిన వడ్ల శ్రీకాంత్ మరియు వడ్ల విజయ్ కుమార్ లు ఈ దొంగతనం చేసినట్లు నిర్ధారణకు వచ్చారు.కోర్టులో సమర్పించిన బలమైన ఆధారాల ఆధారంగా నిందితులు నేరాన్ని ఒప్పుకోవడంతో కేసు రుజువైంది. ఈ మేరకు ఎల్లారెడ్డి జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ యం.సుష్మ నిందితులకు 16 నెలల జైలు శిక్ష మరియు ఒక్కొక్కరికి రూ.2000/- జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు.




పోలీస్ తరపున వాదనలు వినిపించిన అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రామకృష్ణ ని, కేసును సమర్థవంతంగా దర్యాప్తు చేసిన గాంధారి ఎస్‌హెచ్‌ఓ ఆంజనేయులు ని, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఏఎస్సై జె. రామేశ్వర్ రెడ్డి ని, సీడీఓ డి. నిరంజన్ ని జిల్లా ఎస్పీయం. రాజేష్ చంద్ర, అభినందించారు.

# మృత్యువాత పడ్డ కోతులపై ఎంక్వయిరీ

కామారెడ్డి (ఆర్ సి) బిక్కనూరు, ఫిబ్రవరి 3 (ప్రజాజ్యోతి)

భిక్కనూరు మండలంలోని అంతంపల్లి శివారులలో జాతీయ రహదారిలో గత 15 రోజుల క్రితం విషాహారం తిని మృత్యువాత పడ్డ కోతులను గురించి ఎంక్వైరీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిఎల్పిఓ శ్రీనివాస్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజ్ కిరణ్ రెడ్డి అంతంపల్లి గ్రామపంచాయతీని సందర్శించి, సర్పంచ్ మంజుల సంజీవరెడ్డి, ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ కార్యదర్శి మహేష్ లను పూర్తి వివరాలు అడిగి ఎంక్వయిరీ చేయడం జరిగింది.



# మున్సిపాలిటీలో పోటీ చేస్తున్న బిజెపి, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు వీరే

**కామారెడ్డి టౌన్ ఫిబ్రవరి 3 ప్రజా జ్యోతి**

బిజెపి పార్టీ నుండి పోటీ చేసిన అభ్యర్థులు వీరే...
1వ వార్డు ఉప్పు లక్ష్మీపతి, 2వ వార్డు రాథోడ్ నరేష్, 3వ వార్డు యాదమ్మ, 4వ వార్డు చిక్కులపల్లి శ్రీనివాస్, 5వ వార్డు పిల్లి స్నేహ శివ, 6వ వార్డు ముల్క శ్రీనివాస్, 7వ వార్డు తన్నీరు రమాదేవి, 8వ వార్డు ఏనుగు శ్రీధర్ రెడ్డి, 9వ వార్డు బండారి నరేందర్ రెడ్డి, 10వ వార్డు కాసర్ల మాధవి, 11వ వార్డు కాసర్ల రాణి, 12వ వార్డు చిన్నోళ్ల సుధారాణి, 13వ వార్డు ఎడ్ల జయమ్మ, 14వ వార్డు భట్టు స్రవంతి, 15వ వార్డు మాడుగుల జమున, 16వ వార్డు యాడారం ప్రియాంక, 17వ వార్డు అవధూత నరేందర్, 18వ వార్డు షేక్ వసీం, 19వ వార్డు భాను ప్రకాష్, 20వ వార్డు కళ్లెం ప్రేమలత, 21వ వార్డు ధనలక్ష్మి, 22వ వార్డు విశ్వశాంతి శరత్, 23వ వార్డు నార్సింగ్ అర్చన, 24వ వార్డు చిరంజీవి రాజు, 25వ వార్డు దాకి అరవింద్, 26వ వార్డు మోచి మధు, 27వ వార్డు ముదాం సౌమ్య, 28వ వార్డు పాక సందీప్, 29వ వార్డు కన్నెబొయిన అశోక్, 30వ వార్డు మంత్రి పుష్పలత, 31వ వార్డు దువాల చంద్రశేఖర్, 32వ వార్డు చల్ల అశోక్, 33వ వార్డు కుంట లక్ష్మారెడ్డి, 34వ వార్డు ఆకుల సుజిత, 35వ వార్డు భోజన్నగారి వినోద, 36వ వార్డు కైరా రాహుల్ గౌడ్, 37వ వార్డు అల్వాల కృష్ణప్రసాద్, 38వ వార్డు నంది సవిత, 39వ వార్డు మోటూరి శ్రీకాంత్, 40వ వార్డు చంద్రిక, 41వ వార్డు నామాల లక్ష్మీ, 42వ వార్డు పెద్దబోయిన శ్వేత, 43వ వార్డు తోట వంశీకృష్ణ, 44వ వార్డు ప్రీతి, 45వ వార్డు కంది బాలమణి, 46వ వార్డు గబ్బిన్ కర్ రాజ్ కుమార్, 48వ వార్డు పొలాస శ్రుతి, 49వ వార్డు తాటి పాముల సందీప్.

బి ఆర్ ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులు...

1వ వార్డు మేడిపల్లి చిన్న నర్సయ్య, 2వ వార్డు రాథోడ్ మహిపాల్, 3వ వార్డు నీరడి సందీప్, 4వ వార్డు షేక్ ముఖీద్, 5వ వార్డు తురు మంజుల, 7వ వార్డు ఫరీన్ ఖాతూన్, 8వ వార్డు చీటి పాండు రంగారావు, 9వ వార్డు నిట్టు రఘుపతి, 10వ వార్డు పెద్దోళ్ల జ్యోతి, 11వ వార్డు మంచాల అనిత, 12వ వార్డు కాసర్ల గోదావరి, 13వ వార్డు కోటపల్లి గంగమణి, 14వ వార్డు మాసుల అంజలి, 15వ వార్డు పడాల పద్మ, 16వ వార్డు గుంజ జ్యోతి, 17వ వార్డు లోలం శ్రీనివాస్, 18వ వార్డు మీర్జా హఫీజ్ బేగ్, 19వ వార్డు నాతిపల్లి మల్లేష్ యాదవ్, 20వ వార్డు ఆంద్రాసి సుజాత, 21వ వార్డు జువ్వాజి శిల్పాశ్రీ, 22వ వార్డు హుమెరా ఖాతూన్, 23వ వార్డు ముస్కాన్, 24వ వార్డు సిరిసిల్ల భారతి, 25వ వార్డు అధికం రమేష్ గౌడ్, 26వ వార్డు సంగి మోహన్, 27వ వార్డు గోపు బాలమణి, 28వ వార్డు మామిండ్ల లక్ష్మీ, 29వ వార్డు మహమ్మద్ నజీరోద్దీన్, 30వ వార్డు ఖైసర్ బేగం, 31వ వార్డు సయ్యద్ ఎజాజ్ హుసేన్, 32వ వార్డు గాజుల కుమార్, 33వ వార్డు కుంబాల రవి, 34వ వార్డు నిట్టు గీతారాణి, 35వ వార్డు పోలీస్ సంపూర్ణ బాయి, 36వ వార్డు గైని రాణి, 37వ వార్డు అర్కల ప్రభాకర్, 38వ వార్డు సమీమ్ షేక్, 39వ వార్డు పాత హన్మాండ్లు, 40వ వార్డు వంగా లత, 41వ వార్డు రాపల్లి నవ్య, 42వ వార్డు షేక్ పర్వీన్ బేగం, 43వ వార్డు పుల్లూరు సతీష్, 44వ వార్డు పిట్ల వేణుగోపాల్, 45వ వార్డు కాల లక్ష్మీ, 46వ వార్డు గెరిగంటి లక్ష్మీనారాయణ, 47వ వార్డు గెరిగంటి స్వప్న, 48వ వార్డు నాజియా బేగం, 49వ వార్డు పుల్లూరు జ్యోతి.

# రేణుక ఎల్లమ్మ 50వ వార్షికోత్సవాలు

**కామారెడ్డి (ఆర్ సి) బిక్కనూరు, ఫిబ్రవరి 3 (ప్రజాజ్యోతి)**
భిక్కనూరు పట్టణంలో గల శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి 50 వ వార్షికోత్సవ సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి. మూడు రోజులపాటు జరగనున్న జాతర కార్యక్రమంలో సోమవారం రోజు ఎడ్లబండ్ల ప్రదర్శన, మంగళవారం రోజు శ్రీ రేణుక జమదగ్నిలా వివాహం తో పాటు, ఎంతో ఆకర్షణగా నిలవనున్న ఏడంతరాల బోనం ప్రత్యేకం. ఈ మహా జాతరను చూడడానికి మండలంలోని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తండోపతండాలుగా వచ్చి అమ్మవారి ఆశీస్సులు పొంది, బుధవారం నాగవెల్లి నిర్వహించి జాతర ముగిస్తారు.



# ముద్దోజ్ వాడి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన గ్రామ సర్పంచ్ ఉమర్ ఉప సర్పంచ్ అశోక్ రెడ్డి

**సదాశివనగర్ ఫిబ్రవరి 3 ప్రజా జ్యోతి**

మొద్దోజి వాడి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి గ్రామ పంచాయతీ పాలకులు విశేష ప్రాధాన్యం ఇస్తున్నారని మరోసారి స్పష్టమైంది. ఈ క్రమంలో గ్రామ సర్పంచ్ షేక్ హుమార్, ఉప సర్పంచ్ అశోక్ రెడ్డిలు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను విస్తృతంగా సందర్శించి, విద్యా బోధనతో పాటు పాఠశాలలో అందుతున్న సౌకర్యాలను సమగ్రంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా తరగతి గదుల పరిస్థితి, విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల బోధన విధానం, మిడ్‌డే మీల్ అమలు, తాగునీటి సదుపాయం, మరుగుదొడ్ల నిర్వహణ, విద్యార్థులకు అందుతున్న పాఠ్య పుస్తకాలు, యూనిఫాంల వంటి అంశాలపై వారు ఆరా తీశారు. పాఠశాలలో ఇంకా మెరుగుపరచాల్సిన అంశాలను గుర్తించి, వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

విద్యార్థులతో స్నేహపూర్వకంగా ముచ్చటించిన సర్పంచ్ షేక్ హుమార్, గ్రామ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అయితేనే పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్య అందుతుందని పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధికి అవసరమైన నిధులను గ్రామ పంచాయతీ ద్వారా సమకూర్చి అన్ని విధాలా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

ఉప సర్పంచ్ అశోక్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామంలో విద్యకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు. పాఠశాలలో డిజిటల్ విద్య, క్రీడా సామగ్రి, గ్రంథాలయ అభివృద్ధి వంటి అంశాలపై ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తామని చెప్పారు. ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తే గ్రామ పంచాయతీ పూర్తి స్థాయిలో అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు.




ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, గ్రామ పాలకుల సహకారం వల్ల పాఠశాలలో సానుకూల మార్పులు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. తల్లిదండ్రులు కూడా గ్రామ పాలకుల చొరవను ప్రశంసిస్తూ, తమ పిల్లలకు మెరుగైన విద్య అందేలా సహకరిస్తామని అన్నారు.

ఈ పాఠశాల సందర్శన కార్యక్రమంలో పంచాయతీ వార్డుసభ్యులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. గ్రామ పాలకుల చొరవతో మొద్దోజి ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి దిశగా వేగంగా ముందుకెళ్తోందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారూ

# కాలభైరవ స్వామి ఆలయంలో సింధూర పూజలు





**రామారెడ్డి ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రంలోని ఈసన్నపల్లి - రామారెడ్డి గ్రామాలలో కొలువై ఉన్న పవిత్రమైన పుణ్యక్షేత్రం శ్రీ కాలభైరవ స్వామి వారికి మంగళవారం సందర్భంగా సింధూర పూజలు నిర్వహించారు. ఆలయ సిబ్బంది. ఆలయ కార్య నిర్వహణ అధికారి ప్రభు రాంచంద్రం గుప్తా, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, సిబ్బంది నాగరాజు,భారత్,భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ అభ్యర్థుల జాబితా విడుదల

## - 49 స్థానాలకు 40 స్థానాల్లో బిఆర్ఎస్ బరిలో

**కామారెడ్డి (ఆర్ సి) ఫిబ్రవరి 3 (ప్రజాజ్యోతి)**

ఎంతో రసవత్తరంగా సాగనున్న కామారెడ్డి మున్సిపాలిటీ ఎన్నికల్లో మంగళవారం రోజు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల జాబితాను విడుదల చేసింది. ఇందులో 49 వార్డులకు గాను 40 వార్డులలో బిఆర్ఎస్ అభ్యర్థులు బరిలో ఉన్నారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వర్లుగా చేయడమే లక్ష్యం



పేదల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం : రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి



**నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 3 ( ప్రజా జ్యోతి)**

కోటి మంది మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి కోటీశ్వర్లుగా తీర్చిదిద్దడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. రేకులపల్లి భూపతిరెడ్డి స్పష్టం చేశారు.మోపాల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మోపాల్ మండలానికి చెందిన 104 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పేదల సంక్షేమమే లక్ష్యంగా అనేక పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం అప్పుల భారంతో రాష్ట్రాన్ని దివాళా తీశిందని విమర్శించారు.



వృద్ధులకు త్వరలోనే పెన్షన్లు అందించనున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారని గుర్తు చేశారు. ఉచిత బస్సు ప్రయాణం, వడ్డీలేని రుణాలు, రైతు భీమా, రైతు భరోసా, రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాల ద్వారా పేదలు నేరుగా లబ్ధి పొందుతున్నారని పేర్కొన్నారు.

మహిళా శక్తికి పెద్దపీట

మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, ఇందిరామహిళా శక్తి కార్యక్రమం కింద డ్వాక్రా గ్రూపులు సిండికేట్లుగా ఏర్పడి బస్సులు కొనుగోలు చేసి ఆర్టీసీకి అద్దెకిస్తే నెలకు సుమారు రూ.70 వేల వరకు ఆదాయం పొందే అవకాశం ఉందన్నారు.

రైతును రాజును చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని, రైతులకు ఉచిత కరెంట్, రైతు భరోసా, రుణమాఫీ వంటి పథకాలు నిరంతరం కొనసాగుతున్నాయన్నారు. బీజేపీ పాలిస్తున్న రాష్ట్రాల్లో సంక్షేమ పథకాలు లేవన్న విషయాన్ని ప్రజలు గమనించాలని సూచించారు. ఎన్నికల సమయంలో రాముడి పేరును తెరపైకి తెచ్చి ఓట్లు అడుగుతున్నారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగా రెడ్డి, పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు, మండల కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం సిబ్బంది పాల్గొన్నారు.


# కాంగ్రెస్ అభ్యర్థులకు బి-ఫామ్‌లు అందజేత

## రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి




**నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 3 ( ప్రజా జ్యోతి)**

నిజామాబాద్ నగర కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులకు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. రేకులపల్లి భూపతిరెడ్డి బి--ఫామ్‌లను అందజేశారు. ఈ కార్యక్రమం రూరల్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లి ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు. పార్టీ అభ్యర్థులందరూ ఐక్యంగా పనిచేస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తే విజయము తథ్యమని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ తరపున1వ డివిజన్: అగ్గు భోజన్న3వ డివిజన్: సంధ్యారాణి4వ డివిజన్: తరుణ్5వ డివిజన్: ఈగ రమేష్13వ డివిజన్: హరి చంద్ నాయక్18వ డివిజన్: హనుమండ్లుకుబి--ఫామ్‌లు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగా రెడ్డి, పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాగా రెడ్డి, సంజీవ్ రెడ్డి తాతలు తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 6న సీఎం రేవంత్‌రెడ్డి నిజామాబాద్ పర్యటన

**కాంగ్రెస్ కార్యకర్తలు భారీగా తరలిరావాలని ఎమ్మెల్యే పిలుపు**

**బహిరంగ సభ ప్రాంగణాన్ని పరిశీలించిన రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి**



**నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి,3 ( ప్రజా జ్యోతి)**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం అభివృద్ధి పనులకు అధికారికంగా తొలిసారిగా నిజామాబాద్ జిల్లాకు ఈ నెల 6న పర్యటించనున్నట్లు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. రేకులపల్లి భూపతిరెడ్డి తెలిపారు.

ఈ సందర్భంగా డిచ్‌పల్లి మండలం బర్ధిపూర్ శివారులోని కేశపూర్ గ్రామ సమీపంలో ఏర్పాటు చేయనున్న భారీ బహిరంగ సభ ప్రాంగణాన్ని మంగళవారం ఎమ్మెల్యే పరిశీలించారు. సభ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లపై అధికారులకు, పార్టీ నాయకులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిజామాబాద్ జిల్లాకు రావడం చారిత్రాత్మక ఘట్టమని అన్నారు. జిల్లాభివృద్ధికి దిశానిర్దేశం చేసే కీలక ప్రకటనలతో సీఎం ఈ బహిరంగ సభకు హాజరవుతారని పేర్కొన్నారు.

సుమారు 50 వేల మందితో ఈ భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. నిజామాబాద్ జిల్లా ప్రజలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ముఖ్యమంత్రి సభను ఘనంగా విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు నాగేష్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ ముప్పా గంగారెడ్డి, పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్, డీసీసీ కార్యదర్శి భాస్కర్ రెడ్డి, రూరల్ యూత్ నాయకుడు నరేష్, వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలలో ప్రథమ బహుమతులు సాధించిన శ్రీ పవన్ స్కూల్




**మెండోరా: ఫిబ్రవరి /03 (ప్రజా జ్యోతి)**

మెండోరా మండలం బుస్సాపూర్ గ్రామంలోని శ్రీ పవన్ స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబర్చారు. మహబూబాబాద్ జిల్లాలోని కేసముద్రంలో జరిగినటువంటి అండర్-14,అండర్ -17, బాలబాలికల 7-బ్లాక్ కోకో పోటీల విభాగంలో రెండు ప్రథమ బహుమతులు పొందారని ప్రిన్సిపాల్ దయానంద్ అభినందించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ ఇంచార్జ్ సతీష్ గౌడ్, పి.ఈ.టి ప్రదీప్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## జాతీయ సాఫ్ట్ బాల్ అండర్ 17 పోటీలకు జెడ్పిహెచ్ఎస్ తొర్లికొండ విద్యార్థిని ఉత్కం శ్రీనిధి



నిజామాబాద్ జిల్లా జక్రాన్ పల్లి మండలం తొర్లికొండ గ్రామంలో
గత నెల 21 నుండి 23 వరకు జడ్పిహెచ్ఎస్ కమ్మర్పల్లి లో జరిగిన 69వ రాష్ట్ర స్కూల్ గేమ్స్ సాఫ్ట్ బాల్ అండర్ 17 పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొర్లికొండ విద్యార్థిని ఉత్కం శ్రీనిధి జిల్లా జట్టు తరఫున
పాల్గొని జట్టు విజయానికి కృషి చేసి బంగారు పతకం అందుకొని ఈనెల 04 నుండి 08 వరకు చత్తీస్గడ్ రాష్ట్రం బిలాస్పూర్ లో జరిగే 69వ జాతీయ సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికై ఈరోజు బయలుదేరుతున్నట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మర్కంటి గంగా మోహన్ తెలిపారు.
రాష్ట్ర జట్టుకు కోచ్ గా మర్కంటి గంగా మోహన్ వ్యవహరిస్తున్నారు.

ఈ సందర్భంగా
ప్రధానోపాధ్యాయులు మరియు జక్రాన్ పల్లి మండల విద్యాధికారి మూడెడ్ల శ్రీనివాస్ అభినందించారు . శ్రీనిధి చదువులో రాణిస్తూనే జాతీయస్థాయిలో పోటీలకు ఎంపిక కావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో పాఠశాల క్రీడా మైదానంలో మరిన్ని శిక్షణ కార్యక్రమాలు చేపట్టి చదువుతోపాటు క్రీడల్లో కూడా
ముందు తీసుకెళ్తామన్నారు.

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పద్మ నాగరాజు, ఉప సర్పంచ్ తెడ్డు మహిపాల్, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ఎర్రోళ్ల గంగాధర్ కార్యదర్శి చిక్కాల భూమేశ్వర్, విడిసి సభ్యులు , ఉపాధ్యాయ బృందం గ్రామ యువకులు హర్ష వ్యక్తం చేశారు.

## టికెట్ ఇస్తానని ఇవ్వని కాంగ్రెస్ ఇంచార్జి




**ఆర్మూర్, పిబ్రవరి 03(ప్రజాజ్యోతి)**

ఆర్మూర్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశించిన వనం శేకర్, 2 వార్డ్ లో పోటీ చేయడానికి ప్రణాళిక చేసుకున్నారు. కాంగ్రెస్ టికెట్ ఇస్తానని అంటేనే నామినేషన్ వేశానని ఇప్పుడు టికెట్ బిఫామ్ వేరే వ్యక్తి కి ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మోసం చేసారని మీడియా సమావేశం లో అసహనం వ్యక్తం చేసారు.ఇండిపెండెంట్ గా పోటీ చేసి గెలిచి సత్తా చూపిస్త అని అన్నారు

## తెలంగాణ విశ్వవిద్యాలయ అభివృద్ధి పనుల పరిశీలన

**నిర్మాణ పనులు వేగవంతం చేయాలి : వైస్ చాన్సలర్ ఆచార్య టి. యాదగిరిరావు**



**నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 3 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ విశ్వవిద్యాలయంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వైస్ చాన్సలర్ ఆచార్య టి. యాదగిరిరావు పరిశీలించారు. విశ్వవిద్యాలయ ప్రాంగణంలో నిర్మాణ దశలో ఉన్న బాలికల వసతిగృహంతో పాటు ఇండోర్ షటిల్ కోర్టు, బాస్కెట్‌బాల్ కోర్టుల పనులను ఆయన సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా బిల్డింగ్ డివిజన్ ఇంజనీర్ బి. వినోద్ కుమార్‌ను పనుల పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని సంబంధిత అధికారులకు స్పష్టంగా సూచించారు. విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఆయన తెలిపారు.

## తెలంగాణ విశ్వవిద్యాలయంలో పీజీ మూడవ సెమిస్టర్ పరీక్షలు ప్రారంభం

**పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన వైస్ చాన్సలర్**

తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలో పీజీ మూడవ సెమిస్టర్ పరీక్షలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయంలోని పరీక్షా కేంద్రాన్ని వైస్ ఛాన్సలర్ ఆచార్య టి. యాదగిరిరావు, కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జి. రాంబాబు, పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య సంపత్‌కుమార్, ఆడిట్ సెల్ డైరెక్టర్ ఆచార్య గంటా చంద్రశేఖర్‌లతో కలిసి తనిఖీ చేశారు.పరీక్షలు సజావుగా, పారదర్శకంగా నిర్వహించేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని అధికారులు తెలిపారు. క్రమశిక్షణతో పరీక్షలు రాయాలని విద్యార్థులకు సూచించారు.

ఈ పరీక్షలకు మొత్తం 1,981 మంది విద్యార్థులు నమోదు కాగా, 1,902 మంది హాజరయ్యారు. కాగా 77 మంది విద్యార్థులు గైరాజరయ్యారు. పరీక్షల సందర్భంగా ఇద్దరు విద్యార్థులపై మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు చేసినట్లు ఆడిట్ సెల్ డైరెక్టర్ ఆచార్య గంటా చంద్రశేఖర్ తెలిపారు.



## మన ఇసుక మన వెబ్సైట్‌లో బుక్ చేసుకోవాలి

**మన ఇసుక ధర్పల్లికి ఇప్పుడు లేదు ఎమ్మార్వో శాంత**

ధర్పల్లి :ఫిబ్రవరి/03 ( ప్రజా జ్యోతి)

నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలంలో
ఇకనుంచి ఇసుక కావలసినవారు ప్రభుత్వం ఏర్పాటు చేసిన మన ఇసుక వెబ్సైట్ ద్వారా లాగిన్ అయ్యి ఇసుకను పొందాలని ధర్పల్లి తాసిల్దార్ శాంత తెలిపారు. ఇందిరమ్మ లబ్ధిదారులకు 612 రూపాయలు ఇతరులకు 1173 రూపాయలు ఆన్లైన్ ద్వారా చెల్లించి ఇసుకను తీసుకోవాలని తెలిపారు. మన ఇసుక సైట్ ఓపెన్ కావడం లేదు మేము ఈ విషయం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కు తెలిపాము వారి ఆదేశాల మేరకు ప్రారంభిస్తాం
లబ్ధిదారులకు దీనిపై ఇంకేమైనా సందేహాలు ఉంటే ధర్పల్లి ఎమ్మార్వో కార్యాలయంలో సంప్రదించాలని ఆమె తెలిపారు అక్రమ ఇసుకకు చెక్ పెట్టాలని ఈ ఇసుక వెబ్సైట్ ఏర్పాటు చేశారని ఆమె అన్నారు



## బిఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలి- మాజీ ఎమ్మెల్యే షకీల్ అమెర్.

**బోధన్ ఫిబ్రవరి 03(ప్రజాజ్యోతి)**
నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలో మాజీ ఎమ్మెల్యే షకీల్ అమెర్ శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి తీరుపై ఆయన తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఇసుక దందాతో ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ శ్రేణులను మభ్యపెట్టి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుని బీ--ఫారమ్ ఇవ్వడం సిగ్గుచేటని మండిపడ్డారు. కాంగ్రెస్ పాలనలో రెండున్నర సంవత్సరాలుగా బోధన్ పట్టణంలో అభివృద్ధి పూర్తిగా శూన్యమైందని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో మంజూరైన పనులకే శంకుస్థాపనలు చేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఒక్క హామీని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని దుయ్యబట్టారు. ఇప్పటికైనా బోధన్ ప్రజలు కాంగ్రెస్ నాయకులకు తగిన గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ




సందర్భంగా బోధన్ మున్సిపాలిటీలోని 38 వార్డులకు సంబంధించిన బీఆర్ఎస్ బీ--ఫారమ్‌లను షకీల్ అమెర్ పంపిణీ చేశారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి బీఆర్ఎస్ పార్టీ పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు.

## ఫస్ట్ ర్యాంక్‌కు శ్రీరామ్ ఇన్సూరెన్స్ బంపర్ ఆఫర్.

### 10వ తరగతి టాపర్లకు లక్షల రూపాయల గిఫ్ట్ మనీ.

**బోధన్ ఫిబ్రవరి 03 (ప్రజాజ్యోతి)**
ఉన్నత చదువులు చదివి ఫస్ట్ ర్యాంక్ సాధించిన విద్యార్థులకు బోధన్ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ బంపర్ ఆఫర్ ఇస్తోందని ఎడపల్లి ఎస్ఐ ముత్యాల రమ, స్థానిక సర్పంచ్ కందగట్ల రాంచందర్ (అన్నాసేట్) తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకుని మండల, నియోజకవర్గం, జిల్లా, రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకులు సాధించాలని వారు సూచించారు.
ఎడపల్లి మండల కేంద్రంలోని జడ్పి ఉన్నత పాఠశాలలో మంగళవారం శ్రీరామ్ ఇన్సూరెన్స్ కంపెనీ బోధన్ బ్రాంచ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 10వ తరగతి పరీక్షలో ఫస్ట్ ర్యాంక్ సాధించిన విద్యార్థికి గిఫ్ట్ మనీ ప్రకటించారు. వక్తలు మాట్లాడుతూ... విద్యార్థులు పోటీ తత్వాన్ని అలవర్చుకొని కష్టపడి చదివి 2026లో జరిగే 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ర్యాంకులు సాధించాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా విద్యార్థులు ఉన్నత చదువుల్లో రాణించాలని సూచించారు. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేందుకు శ్రీరామ్ ఇన్సూరెన్స్ కంపెనీ ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ బోధన్ బ్రాంచ్ మేనేజర్ సౌందర్య మాట్లాడుతూ, జడ్పి ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఇది సువర్ణ అవకాశం అని అన్నారు. 2026లో జరిగే 10వ తరగతి పరీక్షల్లో



రాష్ట్ర స్థాయిలో ఫస్ట్ ర్యాంక్ సాధించిన విద్యార్థికి రూ.5 లక్షలు గిఫ్ట్ మనీ ఇవ్వనున్నట్లు తెలిపారు. సెకండ్ టాపర్‌కు రూ.2 లక్షలు, ప్రతి జిల్లా టాపర్‌కు రూ.2 లక్షలు ఇవ్వనున్నట్లు వెల్లడించారు. అలాగే ప్రతి నియోజకవర్గ టాపర్‌కు రూ.లక్ష చొప్పున 119 నియోజకవర్గాలకు, ప్రతి మండల టాపర్‌కు రూ.10 వేల చొప్పున 612 మండలాలను కవర్ చేస్తూ మొత్తం రూ.2.2 కోట్ల గిఫ్ట్ మనీని శ్రీరామ్ ఫైనాన్స్ కంపెనీ ద్వారా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సధానంద్, బర్దిపూర్ విఠల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవికుమార్, నాయకులు న్యావనంది గోపాల్, ఐకెపి సిసి లత, శ్రీరామ్ ఇన్సూరెన్స్ కంపెనీ బోధన్ బ్రాంచ్ సిబ్బంది రాఘశ్రీ, మహేందర్, సురేఖ, వికాస్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గాడ్కోల్‌లో గ్రామసభ

### ప్రజా సమస్యలపై విస్తృత చర్చ



**నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 2 ( ప్రజా జ్యోతి)**
సిరికొండ మండలంలోని గాడ్కోల్ గ్రామంలో సర్పంచ్ సంద్ర లత శంకర్ అధ్యక్షతన గ్రామసభను నిర్వహించారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు.
ఈ గ్రామసభకు ఉప సర్పంచ్ సంపత్ రెడ్డి, గ్రామ సెక్రటరీ, వార్డు సభ్యులు, ఫారెస్ట్ శాఖాధికారులు, ఉపాధ్యాయులు, జీపీవో, హెల్త్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది, అంగన్వాడీ కేంద్రాల సిబ్బంది, ఐకెపి సీఓలు, ఇతర శాఖల అధికారులు హాజరయ్యారు.అలాగే పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు పాల్గొని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. గ్రామ అభివృద్ధికి అందరూ సమిష్టిగా పనిచేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. గ్రామసభకు ప్రజల నుంచి మంచి స్పందన లభించింది.

## ఇసుక డంపును స్వాధీనం చేసుకున్న రెవెన్యూ అధికారులు

### పోలీసుల సమాచారంతో ఇసుక డంప్ స్వాధీనం



**ఇందల్వాయి ఫిబ్రవరి 3 ( ప్రజా జ్యోతి న్యూస్ )**
ఇందల్వాయి మండల పరిధిలోని కేకే తండా ప్రాంతంలో ఇసుక అక్రమంగా డంపు చేశారని నమ్మదగిన సమాచారం మేరకు ఇందల్వాయి పోలీసులకు సమాచారం అందగా స్థానిక పోలీసులు ఇందల్వాయి ఇన్చార్జి తాసిల్దార్ శాంత కుమారికి సమాచారం అందించగా ఆమె ఆదేశాల మేరకు కేకే తండాలో అక్రమంగా నిలువచేసిన ఇసుకను స్వాధీనం చేసుకోవడం జరిగిందని స్థానికులు తెలిపారు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంఘటన స్థలానికి చేరుకొని అక్రమంగా నిలువచేసిన ఇసుకను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకొని ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని రెవిన్యూ అధికారులు తెలిపారు, ఈ మేరకు ఇసుక అక్రమంగా డంపు చేసిన నాలుగవ వార్డు సభ్యుడు సంతోష్ పై చర్యలు తీసుకుంటామని రెవిన్యూ అధికారులు తెలిపారు

## భూమి వివాదంలో తమ్ముడిపై అన్న దాడి.

### బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు.

**బోధన్, ఫిబ్రవరి 3 (ప్రజాజ్యోతి):**



నిజామాబాద్ జిల్లా బోధన్ మండలం రాంపూర్ గ్రామంలో భూమి వివాదం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. అన్నదమ్ముల మధ్య ఆస్తి పంపకాల విషయంలో తలెత్తిన గొడవలో అన్న, అతని కుమారుడు కలిసి తమ్ముడిపై దాడికి పాల్పడిన ఘటన వెలుగులోకి వచ్చింది. రాంపూర్ గ్రామానికి చెందిన నాగుల దేవేందర్ (34), కులవృత్తిగా కూలీ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం, తల్లిదండ్రుల ఆస్తి పంపకాలలో భాగంగా ముగ్గురు సోదరులకు ఒక్కో ఎకరం వ్యవసాయ భూమి వచ్చింది. అయితే తల్లిదండ్రుల పేరుపై ఉన్న 0.27 గుంటల భూమిని తమ పెద్దన్న నాగుల మారుతి ఎట్టి పరిస్థితుల్లోనైనా తన కైవసం చేసుకోవాలని ప్రయత్నిస్తున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ క్రమంలో ఫిబ్రవరి 3న సాయంత్రం 5 గంటల సమయంలో కూలీ పని ముగించుకుని తన పొలంలో ఉన్న దేవేందర్‌పై అన్న నాగుల మారుతి, అతని కుమారుడు యోగేశ్వర కలిసి దాడి చేశారని ఆరోపించాడు. బురదలో నెట్టివేసి, కాళ్లతో తొక్కుతూ చంపే ఉద్దేశంతో దాడి చేశారని తెలిపాడు. ప్రాణభయంతో అక్కడి నుంచి తప్పించుకుని పోలీసులను ఆశ్రయించినట్లు పేర్కొన్నారు. ఈ ఘటనపై బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో నాగుల దేవేందర్ ఫిర్యాదు నమోదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## బోధన్‌లో గంజాయి రవాణాపై పోలీసుల దాడి.

### -నాందేడ్ నుంచి సరఫరా చేస్తున్న అష్ఫాక్ అరెస్ట్
### - 1.250 కిలోల గంజాయి స్వాధీనం.

**బోధన్ ఫిబ్రవరి 03 (ప్రజాజ్యోతి).**
బోధన్ పట్టణంలో గంజాయి రవాణా ఘటన కలకలం రేపింది. వాహనాల తనిఖీల్లో గంజాయి రవాణా చేస్తున్న ముఠాను పోలీసులు పట్టుకున్నారు. నాందేడ్ నుంచి గంజాయిని కొనుగోలు చేసి బోధన్‌లో సరఫరా చేస్తున్న అష్ఫాక్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. అష్ఫాక్ వద్ద నుంచి ఒక కిలో 250 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. గంజాయి అక్రమ రవాణాపై నిఘా పెంచిన పోలీసులు వాహనాల తనిఖీలు ముమ్మరం చేయడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ సందర్భంగా బోధన్ ఎసిపి శ్రీనివాస్ మాట్లాడుతూ గంజాయి అమ్మకం, కొనుగోలు లేదా అక్రమ రవాణాకు సంబంధించిన ఏ సమాచారం అందినా వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు. గంజాయి వ్యాపారంలో పాల్గొనే వారిపై ఎటువంటి ఉపేక్ష లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టణంలో మత్తు పదార్థాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు ఆయన వెల్లడించారు.




## రాంపూర్‌లో ఆడబిడ్డ వివాహానికి ఆర్థిక సహాయం.

**బోధన్ ఫిబ్రవరి 03 (ప్రజాజ్యోతి)**



నిజామాబాద్ జిల్లా నవీపేట మండలం రాంపూర్ గ్రామానికి చెందిన గైని నవీన్ పవిత్ర స్మృతిని గౌరవిస్తూ, తండ్రిని కోల్పోయిన ఓ ఆడబిడ్డ వివాహ శుభకార్యానికి ఆర్థిక సహాయం అందజేశారు. భర్తను కోల్పోయిన భార్యకు ధైర్యంగా, తండ్రిని కోల్పోయిన కుమార్తెకు తండ్రిలా అండగా నిలుస్తూ గైని నవీన్ సోదరులు అయినటువంటి గైని మోహన్, ప్రవీణ్, నీరడి సౌజన్య, ఇందిరా లు హృదయపూర్వకంగా 5 వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టిన గ్రామమైన రాంపూర్ పట్ల ఉన్న ప్రేమ, అభిమానం, సేవా భావంతో గ్రామ అభివృద్ధికి ఎల్లప్పుడూ సహకారం అందిస్తామని తెలిపారు. పరస్పర సహకారంతో గ్రామం ఎదుగుదల కోసం ప్రతి ఒక్కరూ ఒకరికొకరం అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే రాంపూర్ గ్రామంలో తండ్రిని కోల్పోయిన ప్రతి ఆడబిడ్డ వివాహానికి భవిష్యత్తులోనూ రూ.5,000ల ఆర్థిక సహాయం అందజేస్తామని వారు ప్రకటించారు. ఈ సేవా కార్యక్రమం గ్రామస్థుల నుంచి అభినందనలు పొందింది.